




విద్యా రంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు :ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు

గడిచిన 55 ఏళ్ల కాలంలో ఎస్.ఎఫ్.ఐ విద్యార్థుల సమస్యలపై అనేక రాజీలేని పోరాటాలు చేసిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని చంద్రారెడ్డి డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల కమిటీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళ రాజధాని తిరువనంతపురంలో ఏర్పడి ఇప్పటివరకు 55 ఏళ్ల దిగ్విజయంగా పూర్తి చేసుకుందన్నారు. రెట్టింపు ఉత్సాహంతో విద్యార్థి సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఎస్ఎఫ్ఐ నగర నాయకులు శివ,పవన్,బాలాజీ,శ్యామ్ కష్ణ, వెంకటేష్ ఇందుకూరుపేట మండల కార్యదర్శి ప్రశాంత్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కొత్త వసంతంలోకి కోటి ఆశలతో..!

నూతన వసంతంలోకి కోటి ఆశలతో ప్రజలు అడుగుపెడుతున్నారు. కొత్త సంవత్సరం వచ్చినప్పుడల్లా తమ జీవితాలు మారుతాయని, వెలుగులు వస్తాయని ఆశపడుతుంటారు.. ప్రజల జీవితాల్లో ప్రభుత్వ విధానాలు పెను మార్పులు తీసుకొస్తున్నాయి. కొత్త ప్రభుత్వం మారింది.. విధానాలు మాత్రం మారడం లేదు. నిత్యావసర ధరలు రోజు రోజుకు ఆకాశాన్నంటుతున్నాయి. కార్మికులు, చిరుద్యోగులు వేతనాలు మాత్రం పెద్దగా మారడం లేదు. నెల్లూరులో నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కోసం, రైతులు మద్దతు ధర కోసం.. మహిళలు నిత్యావసర ధరలు అదుపులో ఉండాలని, ఇలా అనేక మంది నూతన సంవత్సరంలోకి కోటి ఆశలతో అడుగు పెడుతున్నారు.

- ప్రభుత్వాలు కాదు..విధానాలు మారాలి
- నిత్యావసర ధరలు నియంత్రించాలి
- కార్మికులకు కనీస వేతనాలు అందాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నూతన ప్రభుత్వం మారింది... నూతన సంవత్సరం వచ్చింది. ప్రజల జీవన విధానంలో మాత్రం పెద్దగా మార్పు కనిపించడం లేదు. 2025 ఏడాదైనా తమకు, తమ కుటుంబాలకు మంచి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. నిత్యావసర ధరలు, ఉప్పు, పప్పు, నూనె, ఇలా ప్రతి వస్తువు ధరలు పేద, మధ్య తరగతి జనాలకు అందుబాటులో లేకుండా పోయాయి. ఇటీవల కాలంలోనే కిలో నూనె రూ.40 పెరిగింది. పప్పు ధరలు రూ.50 నుంచి రూ.70 వరకు పెరిగాయి. కూరగాయల ధరలు అంతే స్థాయిలో ఉంటున్నాయి. ఎన్నికల సమయంలో మాత్రం ప్రజలకు ఆమోద్యమైన విధానాలు ప్రవేశపెడతారు. గెలిచిన తరువాత ప్రజల గురించి పట్టించుకోవడం లేదు. ఈ ఏడాది అనేక ఆశలు పెట్టుకుంటున్నారు. ఇటీవల రామాయపట్నం పోర్టు వద్ద బిపిసిఎల్ ప్రాజెక్టు రూ.95 వేల కోట్లతో ఏర్పాటు చేయడానికి కేంద్ర సానుకూలత ప్రదర్శించింది. ఇదే జరిగితే ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుంది. దగదర్తి విమానాశ్రయం కూడా కలగానే కనిపిస్తుంది. ఈ ఏడాదైనా అది పట్టాలెక్కుతుందని భావిస్తున్నారు. కృష్ణపట్నం పోర్టు అభివృద్ధి ఆగిపోయింది. కంటైనర్ టెర్మినల్ తరలిపోయింది. సుమారు 10 వేల మంది ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయారు. మళ్లీ పూర్వ వైభవం వస్తుందని ఉద్యోగులు, కార్మికులు ఆశపడుతున్నారు. రైతులు ఈ ఏడాది పెద్ద ఎత్తున పంటసాగు చేశారు. మద్దతు ధర ప్రకటిస్తున్నా దళారులు, మిల్లర్లు మోసం చేస్తున్నారు ఉన్నారు. పండించిన పంటకు ఈఏడాదైనా మంచి ధరలు వస్తాయని ఆశపడుతున్నారు. తెల్లరాయి మైనింగ్, సిలికా లీజుదారులు గత ప్రభుత్వంలో వచ్చే ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వారికి ఈ ఏడాదైనా మంచి చేస్తుందని ఆశపడుతున్నారు. కోటి ఆశలతో ఈ ఏడాదికి స్వాగతం పలుకుతున్నారు. ప్రభుత్వ పెద్దలు ఏం చేస్తారో చూడాలి.



'నూతన సంవత్సర వేడుకలకు దూరం..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నూతన సంవత్సర వేడుకులకు కొందరు రాజకీయ నేతలు, అధికారులు దూరంగా ఉన్నారు. ఇటీవల మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందారు. ఈనెల 1 వరకు సంతాప దినాలను ప్రభుత్వం ప్రకటించింది. కలెక్టర్ ఒ ఆనంద్ తనను ఎవరూ కలవద్దని, అందుబాటులో ఉండనని తెలిపారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డితోపాటు అనేక మంది అధికారులు, మంత్రులు, ఎంఎల్‌లు నూతన సంవత్సరానికి దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు.

సిమెంటు బల్లలు బహూకరణ

ప్రజాశక్తి-కందుకూరు

వాసవిక్లబ్ లెజెండ్స్ వారి ఆధ్వర్యంలో మంగళవారం స్వర్ణ స్వయం కృషిమానసిక దివ్యాంగుల ఆశ్రమానికి కందుకూరు స్టూడెంట్స్ బ్యాగ్స్ వారి సహకారంతో చీదెళ్ళ ప్రసాద్ తండ్రి చీదెళ్ల లక్ష్మయ్య జ్ఞాపకార్థం 2 సిమెంట్ బల్లలను చీదెళ్ల లక్ష్మీ నరసింహ ,తారక చేతుల మీదుగా బహుకరించారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. ఆ క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు ఉన్నారు.

ప్రభుత్వ ఆదేశాలు విధిగా పాటించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 డిసెంబర్ 26 నుంచి 2025 జనవరి 1 వరకు ఏడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రభుత్వ ఆదేశాలను విధిగా పాటించాలని కలెక్టరేట్ అధికార వర్గాలు పేర్కొన్నాయి.

విద్యుత్ రంగ సంస్థలను పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ భవన్ కార్యాలయం వద్ద ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఇంజినీర్స్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ , యునైటెడ్ ఎలక్ట్రసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నాయకులు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా చండీగఢ్‌లో విద్యుత్ సంస్థను ప్రైవేటీకరించడం కోసం అనేకసార్లు ప్రయత్నం చేశారన్నారు. వాటిని అక్కడ కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టిందన్నారు.. కాంట్రాక్టు వర్కర్లు, రెగ్యులర్ కార్మికులు ఐక్యంగా నిలబడి పోరాడుతున్నారన్నారు. జిల్లాలో జరిగే నిరసన కార్యక్రమాలలో విద్యుత్ ఉద్యోగులు ,కార్మికులు పాల్గొనాలని UEEU రాష్ట్ర అధ్యక్షులు సూరిబాబు పిలుపు నిచ్చారు ఇంకా జిల్లా ప్రధాన కార్యదర్శి జకీర్ హుసేన్ మాట్లాడారు. ఆ సంఘం నగర అధ్యక్ష,కార్యదర్శులు నాగయ్య,హరి నారాయణ, జిల్లా నాయకులు ముజార్,ఈటె కొండయ్య, రామయ్య,రాజు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాస్కర్, వెంకటేశ్వర్లు,రమేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రసూల్,సునీల్,కోశాధికారి ప్రసన్న ఉన్నారు.



నిరసన తెలుపుతున్న యుఇఇయు నాయకులు

ప్రజా సమస్యలకు పరిష్కారం చూపండి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

16వ డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలు, స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం నాయకులు కాయంబు శ్రీనివాసుల ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంత్రి నారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు.నాయకులు మాట్లాడుతూ 16వ డివిజన్‌లోని సర్వేపల్లి కాలువ కట్టపై రోజువారీ కూలీ పని చేసుకునేవారితో పాటు చిరు వ్యాపారాలపై ఆధారపడి జీవించే కటుంబాలు 50 ఏళ్లకు పైగా నివసిసు_న్నాయన్నారు. ఆప్రాంతంలో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని, ఆ సమస్యను కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. ప్రజల సౌకర్యార్థం డ్రెయినేజీ కాలువలు నిర్మించడంతో పాటు శాశ్వత ప్రాతిపదికన పట్టాలను మంజూరు చేయించి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలన్నారు. చింతారెడ్డిపాలెం సెంటర్ లో జాతీయ రహదారిపై మెడికవర్ ఆసుపత్రి సెంటర్ వద్ద అండర్ పాస్ బిడ్జిని నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న నందన్

రక్షణ ఉపకరణాలు తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు

విధుల నిర్వహణలో భూగర్భ డ్రెయినేజీ కార్మికులు రక్షణ ఉపకరణాలను తప్పనిసరిగా వినియోగించాలని అదనపు కమిషనర్ నందన్ సూచించారు. కేంద్ర ప్రభుత్వ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మంత్రిత్వ శాఖ, నేషనల్ సఫాయి కర్మచారిస్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్లో భూగర్భ డ్రైనేజీ క్లీనింగ్ కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కార్మికులకు శిక్షణా తరగతులను మంగళవారం నిర్వహించారు. శిక్షణలో పాల్గొన్న అదనపు కమిషనర్ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ పనులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ విధుల సందర్భంలో కార్మికులందరూ తప్పనిసరిగా రక్షణ ఉపకరణాలను ధరించాలని సూచించారు. కార్మికులకు రక్షణ కల్పించడమే ప్రాధాన్యతగా భూగర్భ డ్రైనేజీ కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన రక్షణ ఉపకరణాలను అందించామని తెలిపారు. సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ శోభా రాణి, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ శ్రీనివాస్,సోషల్ వెల్ఫేర్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్,శానిటరీ సిబ్బంది ఉన్నారు.



బోరుకు మరమ్మతులు చేపట్టరూ..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

వలేటివారిపాలెంలోని రామాలయం సమీపంలోని మంచి నీటి బోరు మరమ్మతులకు గురైంది. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని చెబుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మంచినీటి బోరుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - కందుకూరు :కోటారెడ్డి నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్లో మంగళవారం ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా స్కూలు ప్రిన్సిపాల్ బి సురేష్ మాట్లాడారు. గత విద్యాసంవత్సరంలో జరిగిన పదో తరగతి ఫలితాలలో గరిష్ట మార్కులతోపాటు (596/600), అత్యధిక యావరేజి సాధించేలా కషి చేసిన ఉపాధ్యాయులను సత్కరించినట్లు తెలిపారు. అర్ఐ అనిల్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసులు మాటాల్డఆరు. డీన్ బ్రహ్మయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శివయ్య, 10వ తరగతి క్లాసు ఇంచార్జ్ మోహన్ రావు, ఎఒ సురేష్ నాయిడు ఉన్నారు.

పలుచోట్ల సామాజిక పింఛన్లు పంపిణీ



నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని సర్వేపల్లి కాలువ, జాఫర్ కాలువ గట్టులపై ఉన్న పేదలఇళ్లను ఎటువంటి పరిస్థితిలో తొలగించబోమని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం నగరంలోని 16వ డివిజన్లోని గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నుడా చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ లతో కలిసి మంత్రి నారాయణ పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణ టిడిపి అధ్యక్షులు దామ. మల్లేశ్వరరావు సూచనలతో6 వార్డులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ కార్యక్రమంలో ఐటిడిపి అధ్యక్షులు షేక్ మున్న, కందుకూరు నియోజ కవర్గ ముస్లిం మైనార్టీ ఉపా ధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాల్గొన్నారు.



కందుకూరులో..

ప్రజాశక్తి -గుడ్లూరు

: గుడ్లూరు మండలంలో మంగళ వారం మండలంలో 96 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు తెలిపారు. మొత్తం 7,228 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు.



గుడ్లూరులో..

సబ్ కలెక్టర్‌కు ఎంఆర్‌పిఎస్ వినతి


ప్రజాశక్తి-కందుకూరు

కులగణనపై పై అభ్యంతరాల తేదీని మరికొన్ని రోజులు పొడిగించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఎంఎఆర్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వర్ల దేవదాసు మాదిగలు మాట్లాడుతూ 30 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేయడం ద్వారా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకొనే అధికారం ఉందని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం అందకుండా చేయడం కోసం మాదిగలను తక్కువ చేసే ప్రక్రియ లో భాగంగా మాదిగలను ఎక్కువ శాతం ఆది ఆంధ్ర, క్రిస్టియన్ లుగా మరి కొంతమందిని మాలలు గా చూపించారని దీనిపై సమగ్ర విచారణ జరిపించడం కోసం మరికొన్ని రోజులు సమయం పెంచాలని కోరారు. ఈ విషయాన్ని వర్గీకరణ కోసం నియమించిన వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ రంజన్ మిశ్రాకి మంద కృష్ణ మాదిగ గుంటూరులో కలిసిన సందర్భంగా వివరించి కొంత సమయం తీసుకుని అయినా అన్ని ఎస్సీ కులాలకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారనితెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ, జిల్లా కో కన్వీనర్ గౌడపేరు కాంతారావు మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి రావినూతల ముత్తు మాదిగ, జిల్లా కోకన్వీనర్ చదలవాడ కిట్టు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు వేముల అనిల్ మాదిగ చంద్ర మాదిగ రాజేష్ మాదిగ పాల్గొన్నారు.



కుడి కాలువకు నీరు విడుదల

ప్రజాశక్తి - లింగసముద్రం : రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ స్టాప్ లాగ్ లో తలెత్తిన సమస్యను ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మూడు వారాల కిందట 20 అడుగుల లోతు నీటిలో జారిపడిన స్టాఫ్ లాక్ గేటు ను మెగా ఇన్ఫ్రా నిపుణుల బందం, మెకానిక్ బాషా బందం సోమవారం అర్ధరాత్రికి పైకి లేపింది. కుడి కాలువ తూముకు అడ్డముగా ఇనుప ప్లేటును,ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి నీటి ప్రవాహాన్ని తగ్గించి మరమ్మత్తు పనులను చేపట్టారు.గేటు సమస్యను పరిష్క రించేందుకు అధికారులు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ కోలికి రాలేదు. దీంతో కాలువకు నీటిని విడుదల చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు.సైఫాన్ పెట్టి నీటిని కాలువకు విడుదల చేశారు. కర్నూలు నుండి భారీ మోటార్లను తీసుకువచ్చి నీటిని తరలించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అధికారులు ఒకవైపు చేస్తూనే మరోవైపు గేటు సమస్యను పరిష్కరిం చేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. దీంతో ఎట్టకేలకు అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. మంగళవారం 200 క్యూసెక్కుల నీటిని కాలువకు అధికారులు విడుదల చేశారు. ప్రాజెక్ట్ డిఈ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుడికాలువ తూములో ఏర్పడిన సమస్యను పరిష్కరించిటన్లు తెలిపారు.తూము గేటు సమస్య ఏర్పడినప్పటి నుండి ఎంఎల్ఎ నాగేశ్వరరావు అనేక ప్రయత్నాలు చేయించారని, నిపుణులను పిలిపించి సహకరించారన్నారు. ఆయన ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తూ సలహాలు ఇచ్చాడన్నారు. వారికి, ప్రాజెక్టు అధికారులు,ఇబ్బంది తరఫున ధన్యవాదాలు తెలిపారురైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. ప్రాజెక్ట్ డి.ఈ లు వెంకటేశ్వరరావు మధుసూదన్, టిడిపి నాయకులు సోంపల్లి మనోహర్,ఏఈలు చంద్రమౌళి, మనోహర్,నవీన్ ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.



కుడి కాలువకు విడుదలైన నీరు దృశ్యం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

కందుకూరు : కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. కొత్త సంవ త్సరంలో ప్రజలంతా సుఖసం తోషాలతో ఉండాలని ఆకాం క్షించారు.ఎంఎల్ఎ తూమాటి మాధవరావు ఓ ప్రకటనలో ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యంతో పురోభివద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

పజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ ప్రజలకు వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

లింగసముద్రం :మండల ప్రజలకు, అధికారులకు మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య, జెడ్పిటిసి డాక్టర్ చెన్ను నళిని పద్మ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మండల టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాలరావు ఓ ప్రకటనలో ఆకాంక్షించారు.



ఎంఎల్ఎ 'ఇంటూరి' నాగేశ్వరరావు



తూమాటి మాధవరావు ,ఎంఎల్‌సి



బుర్రా మధుసూదన్ యాదవ్, వైసిపి ఇన్‌ఛార్జి



పెన్నా కృష్ణయ్య ఎంపిపి



నళిని పద్మ, జెడ్‌పిటిసి



వేముల గోపాల్‌రావు, టిడిపి మండల అధ్యక్షులు



రైతులకు సూచనలు చేస్తున్న దృశ్యం

పలు చోట్ల పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని పరకొండపాడు రైతు సేవా కేంద్రాల పరిదిలోని పరకొండపాడు అగ్రహారం, దప్పళంపాడు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యసాయాధికారి బి. రవికుమార్ రైతులకు పలు సూచనలు చేశారు. గ్రామ సర్పంచులు, నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ, తహాశీల్దార్, సిఐ

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -గుడ్లూరు :ప్రజా సమస్యలపై నిష్పక్షపాతంగా వార్తలు రాస్తున్న ప్రజాశక్తి పత్రికా రంగంలో ప్రత్యేకతను చాటకుందని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు తెలిపారు. గుడ్లూరు మండలంలో ప్రజాశక్తి ప్రచురించిన క్యాలెండర్ గుడ్లూరు రెవెన్యూ కార్యాలయంలో ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు, తహాశీల్దార్ జి స్వర్ణ, సిఐ మంగారావు చేతుల మీదగా మంగళవారం ఆవిష్కరించారు. ప్రజా సమస్యలపై ప్రజాశక్తి తన పంథాను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో విఆర్ఒ చలమారెడ్డి గుడ్లూరు విఆర్వో టు తిరుపాలు. సిఐ మంగారావు, ప్రజాశక్తి విలేకరులు ఎం వెంకటేశ్వర్లు కె వెంకయ్య, ప్రజా సంఘాల నాయకులు ఈ వెంకటేశ్వర్లు మద్దిశెట్టి జాలయ్య పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సిఐ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కంభం అనూష మంగళవారం మధ్యాహ్నం విధులు పూర్తిచేసుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో దారిలో ఒక సెల్ ఫోన్ దొరికింది. ఆ సెల్‌ఫోన్ స్విచ్ ఆగిపోయింది. వెంటనే ఆమె ఇంటికి వెళ్లి సెలఫోన్ ఛార్జింగ్ చేసింది. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న పాలూరు గ్రామానికి చెందిన పునుగోటి మాల్యాద్రి కుమారుడు మధు ఆ సెల్ ఫోన్ కు ఫోన్ చేసి పోయిన ఫోను తనదని తెలిపాడు. వెంటనే కానిస్టేబుల్ అనూష తన ఇంటి వద్ద పునుగోటి మధుకి సెల్ ఫోను అప్పగించిది. పోయిన సెల్ఫోన్ తనకు అప్పగించినందుకు కానిస్టేబుల్ అనూషకు ధన్యవాదాలు తెలిపారు.



బాధితునికి సెల్‌ఫోన్ అప్పగిస్తున్న కానిస్టేబుల్ అనూష

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యసేవా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కీర్తిశేషులు డాక్టర్ సుల్తాన్ మోహిద్దీన్ జయంతిని స్మరించుకుంటూ పేదలకు మంగళవారం పంపిణీ చేశారు. డాక్టర్ సుల్తాన్ మోహిద్దీన్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు వారి కుటుంబ సభ్యులను ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్ అభినందనలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్,డాక్టర్ ఆదిలాబాను, ముష్టాక్, జావహర్ బాను, అశ్వాక్,రహంతున్నిసా పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ధర్నా విడ్డూరం..



ప్రజాశక్తి-కావలి
విద్యుత్ ఛార్జీల పెంపునకు కారణం జగన్‌రెడ్డే అయినా.. వైసిపి నాయకులు ధర్నా నిర్వహించడం విడ్డూరంగా ఉందని ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. 17మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ.12,67,723 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించిన, వనరులను సద్వినియోగం చేసుకోలేక అవినీతి, కక్షసాధింపు విధానాలతో పాలన చేసిన జగన్‌రెడ్డి విద్యుత్ ఛార్జీల పెంపునకు కారణమయ్యారన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32వేల కోట్ల భారం మోపారన్నారు. చట్టవిరుద్ధంగా పిపిఎలను రద్దు చేయడం వల్ల 7వేల మెగావాట్ల తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోయినట్లు తెలిపారు. విద్యుత్ సంస్థలపై రూ.49వేల కోట్లకు పైగా అప్పు చేసినా ఒక్కటంటే ఒక్క విద్యుత్ ప్లాంటును నిర్మించలేదన్నారు. నిర్మాణం పూర్తి అయిన విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న కృష్ణపట్నం, విటిపిఎస్‌లను సకాలంలో ప్రారంభించలేదన్నారు. దానిని కారణంగా చూపి విద్యుత్ కొరతను కావాలని సృష్టించి, కమిషన్ల కోసం బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్‌ను కొనుగోలు చేయడం వల్ల రూ.2700 కోట్లు నష్టం వచ్చిందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు లాంటి విద్యుత్ పరికరాలను కమిషన్లకోసం అధికరేట్లకు కొనుగోలు చేయడం వల్ల వేల కోట్ల నష్టం వచ్చిందని, ఇలా జగన్ విద్యుత్ ఛార్జీలు పెంచి, ఆయనే ధర్నాలు చేయడం ప్రజలను మోసగించడమేనన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, దిలిపాటి శ్రీనివాసులు, గుర్రం సునీల్, కేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి, యర్రం వెంకటేశ్వర్లు రెడ్డి, అరుణమ్మ, సురేష్, శ్రీనివాసులు రెడ్డి, పసగిల రవి, గుర్రం సునీల్, సురే శ్రీనివాసులురెడ్డి, అలపాక రవి పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి



మాట్లాడుతున్న వృకాసం నాయకులు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి
పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను హేళనగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షాను రాజ్యాంగ ప్రతిపత్తి కోల్పోయినందున మంత్రి వర్గం నుండి తక్షణం తొలగించాలని వ్యకాసం, కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కావలి ఆర్.డి.ఒ. సన్నీ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్య.కా.స. రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ 20 రోజుల క్రితం పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను కించ పరుస్తూ, వ్యాఖ్యలు చేశారన్నారు. అమిత్‌షాను రాజీనామా చెయ్యాలని ప్రజలు, ప్రజాతంత్రవాదులు ఆందోళనలు చేస్తున్నా.. పట్టించుకోకపోగా, పైగా ప్రధాని మోడీ వెనకేసుకొస్తున్నారు. రాష్ట్రంలో అధికార పక్ష టిడిపి, జనసేన నాయకులు గానీ, ప్రతిపక్షం అయినా వైసిపి నాయకులు గానీ ఖండించక పోవడం దుర్మార్గమన్నారు. అందుకే రాష్ట్రపతి తక్షణం అమిత్ షాను తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వ్య.కా.స. కావలి మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.సీతారామయ్య, మరుపూడి రాధా కృష్ణయ్య, కెవిపిఎస్ నాయకులు జె.మణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను వెంటనే భర్త రఫ్ చేయాలని సిపిఎం బోగోలు మండల శాఖ కార్యదర్శి తుమ్మల వెంకయ్య డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను దేశవ్యాప్తంగా జరుగు తున్న నిరసనలు చేస్తున్న సందర్భంగా మంగళ వారం తహశీల్దార్ సురేష్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య విలేకరులతో మాట్లాడుతూ భారతదేశ అత్యున్నతమైన పార్లమెంట్ నిండు సభలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానించినట్లు మాట్లా డడం శోచనీయమని తెలిపారు. నేటి సమాజంలో మానవుడు స్వేచ్ఛ స్వాతంత్య్రా లతో బతుకుతున్నారు అంటే కేవలం అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వలెనని తెలుసుకోవాలని హితవు పలికారు. అమిత్‌షా అనుభవిస్తున్న పదవి ఆయన పెట్టిన భిక్ష అని తెలిపారు. కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి బాడుల్ల, సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్.కె.అన్వర్ భాషా, మండల వ్యవసాయ సభ్యులు పొట్లూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో రైతుల ఆందోళన



ఆందోళన చేపడుతున్న రైతులు, గ్రామస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి
ఇంతవరకు పరిష్కారం కాని భూ సమస్యలు ఎన్నో ఉన్నాయని వాటి పరిష్కారం చూపకుండా, మళ్లీ రెవెన్యూ సదస్సులు నిర్వహించడంపై గ్రామపంచాయతీ రైతులు ప్రజలు సచివాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ శాశ్వత పరిష్కారం కోసం ఈ రెవెన్యూ సదస్సులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఈ సదస్సులో మీ సమస్యలు పరిష్కారం చూపుతామన్నారు. అనంతరం రెవెన్యూ సదస్సులో శ్మశానానికి స్థలానికి పట్టా ఇవ్వాలంటూ ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిములు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ నాయకులు షేక్.నాయబ్ రసూల్ మాట్లాడుతూ బిజ్జంపల్లి గ్రామంలో 100 ముస్లిం కుటుంబాలలో 300మంది జనాభా ఉన్నారని మృతులను ఖననం చేసేందుకు చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. 2024లో సర్వే నెంబర్ 498/4లో 58 సెంట్లు 499/1లో ఒక ఎకరాలు రెండు సెంట్లు మొత్తం రెండు ఎకరాలు ప్రభుత్వం కేటాయించిందని పట్టా మంజూరు చేయకపోవడంతో ఈ భూమిని కొందరు ఆక్రమిస్తున్నారని తెలిపారు. ముస్లిములకు ఇచ్చిన ప్రభుత్వ పట్టా భూములను సైతం వివాదంలో ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే ఎస్‌టిలకు సంబంధించిన భూములు వాటికి హద్దులు చూపించాలని మరికొందరికి పక్కా గృహాలకు ఇంటి స్థలం ప్రభుత్వం కల్పించే భూములను ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమం లో రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య, ఆవాజ్ కమిటీ నాయకులు షేక్ నాయబ్ రసూల్, ముస్లిం పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

పొలానికి విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలి



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని పెద్ద అబ్బీపురానికి గ్రామానికి చెందిన ఇమ్మడిశెట్టి పెద వేంగయ్య తండ్రి కొండయ్య అనే రైతు తమ పొలానికి సంబంధించిన ఒక సర్వీస్ కనెక్షన్ అయినా ఇవ్వాలని ఎపిఎస్‌పిడిసిఎల్ ఎఇ నిరంజన్‌తో మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆ రైతు మాట్లాడుతూ పెద్ద అబ్బీపురంలోని పొలంలోని సర్వేనెంబర్ 7లోని రెండవ బిన్నం లో ట్రాన్స్‌ఫార్మర్, ఎన్పీమీటర్, ఐదు స్తంభాలతో సర్వీస్ నెంబర్ 206ను తన తండ్రి కొండయ్యతోపాటు బాలయ్య, మోహన్ కలిసి పొంది ఉన్నారని తెలిపారు. కొంతకాలం తర్వాత బాలయ్య అనే వ్యక్తి తమకు తెలియకుండా రెండు సర్వీసులను ఎక్కించుకున్నారు. తదనంతరం తనతాత ఇమ్మడిశెట్టి నరసయ్య పేరుపై ఉన్న సర్వీసును బాలయ్య అనేవ్యక్తి తన భార్య పేరుతో మార్పించు కున్నారు. తాము కుటుంబ విభజన జరిగినప్పుడు నుండి రెండు సర్వీసులు ఒకటి బాలయ్య రెండోది తాను వాడుకుంటున్నా న్నారు. ఈ మధ్య ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిన పిదప ఆకసింది ఆ ట్రాన్స్‌ఫార్మర్ నీకు ఎలాంటి సంబంధం లేదని బాలయ్య అనే వ్యక్తి దుర్భాషలాడుతూ దౌర్జన్యం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోకాలం నుంచి వాడుతున్న తమకు హక్కు లేకుండా ఎలా పోతుందని, తాను సోమవారం రోజు గ్రీవెన్స్‌ కు వెళ్లి కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి ఎస్‌ఇ పిలిపించి తప్పనిసరిగా ఆతనికి ఒక కనెక్షన్ ఇప్పించాలని ఆదేశించారన్నారు. ఈ విషయమై మంగళవారం పొలంలో స్థానిక ఎస్‌ఐ సైదులు ఆ కనెక్షన్ సంబంధించిన డబ్బులు సైతం తాను ఇస్తానని ఎఇకి చెప్పారని తెలిపారు. త్వరగా ఇమ్మడిశెట్టి పెద్ద వెంగయ్యకు ఒక సర్వీస్ ఇప్పించాలని, బాలయ్యను అడిగారన్నారు. ఈ విషయంలో ఎపిఎస్‌పిడిసిఎల్ ఎఇ నిరంజన్, వారి సిబ్బంది, పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది మొత్తం పాల్గొన్నారు.

సబ్‌జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు



ప్రజాశక్తి-కావలి : కావలి మండల లోక్ అదాలత్ ఆధ్వర్యంలో సబ్ జైలులో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అడిషనల్ జుడీషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ విక్రమ్ సిన్హా ముఖ్య అతిథిగా హాజరై అక్కడ ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచిగా మెలగాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం వచ్చే ఉపాధి అవకాశాలు ఉపయోగించుకొని, సమాజంలో గౌరవంగా జీవితం గడిపాలని తెలిపారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, మెంబర్ ఎం.మాలకొండారెడ్డి, జైలు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం వితరణ



ప్రజాశక్తి-బిట్రగుంట : స్థానిక భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని అనాథలకు లింగసముద్రం మండలం వీరరాఘవునికోట వాసులు మందా ప్రేమకుమారి రూ.20వేలు విలువైన బియ్యం, అందరికీ పాదరక్షలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమకుమారి మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలో వారికి సహాయం చేయాలనే ఆలోచన ఎప్పటి నుంచో ఉందని, నూతన సంవత్సర సందర్భంగా మంగళవారం ఆదరణ కేంద్రంలో వారిని చూసి మనసు చలించి పోయిందని తనవంతు సహాయం చేశానని ఆదరణ కేంద్రం నిర్వహిస్తున్న సింహాద్రి భవానీలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ప్రేమకుమారి, తండ్రి చెరుకూరి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



బోధనోపకరణాలు ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : బోధనా ప్రణాళికలు, బోధనోపకరణాలు ప్రతి పాఠశాలలో ఉండాలని ఎంఇఒ-1 షేక్.మస్తాన్‌వలీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కుర్రపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి ఆయన మాట్లాడారు. పాఠశాల ప్రార్థనా సమయానికి పాఠశాల చేరుకుని పాఠశాల ప్రార్థనలో పాల్గొని విద్యార్థులకు నీతివాక్యాలు తెలిపారు. అనంతరం అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోధన ప్రణాళికలను పరిశీలిస్తూ బోధన ప్రణాళికలు, బోధనోపకరణలతో విద్యార్థులకు బోధన చేయడం వల్ల మనం చెప్పే విషయాన్ని వాళ్లు త్వరగా అర్థం చేసుకొని గ్రహిస్తారని తెలిపారు. రాగి జావ పరిశీలించి సంతృప్తి చెంది విద్యార్థులతో కలిసి రాగిజావ సేవించారు. పాఠశాల ఉపాధ్యాయుల, విద్యార్థుల, మధ్యాహ్న భోజన నిర్వాహకుల ఆయా అటెండెన్స్ రిజిస్టర్స్ మధ్యాహ్న భోజన చిక్కి గుడ్ల రిజిస్టర్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని షైన భాను పాల్గొన్నారు.

ఆగని చికెన్ వేస్ట్ దందా..

ప్రజాశక్తి కోవూరు : పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగించి పరిసరాలను దుర్వాసన వెదజల్లుతున్న చికెన్ వేస్ట్ అక్రమ రవాణా చాటుమాటుగా కొనసాగుతూనే ఉంది. కోవూరు పోలీసులు మాత్రం ఈ చికెన్ వేస్ట్ అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు. గత నెలలో చెన్నయ్ నుంచి కోవూరుకు ఆక్రమంగా రవాణా అవుతున్న రెండు వాహనాలను సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారు. జామున కర్ణాటక నుంచి చెర్లోపాలెంకు వస్తున్న చికెన్ వేస్ట్ వాహనాన్ని కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌ఐ రంగనాథ్‌గౌడ్ పర్యవేక్షణలో ఆ వాహనాన్ని సీజ్ చేసి కోవూరు పోలీసుస్టేషన్ కు తరలించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న కోవూరు ఎఫ్ఎఒ శ్రీనివాసులు కోవూరు పోలీసు స్టేషన్‌కు చేరుకుని చికెన్ వేస్ట్ తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేయించారు. అనంతరం ఈ చికెన్ వేస్తున్న పెన్నానది ప్రాంతంలో గొయ్యి తీసి అందులో పూడ్చేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ చికెన్ వేస్ట్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కోవూరు మండలంలో ఎక్కడా కూడా చికెన్ వేస్ట్ రవాణా చర్యలు చేపట్టామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని చేపలు సాగు చేసే రైతులు చికెన్ వేస్ట్ వాడకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

నత్రజని వాడకంతో అదనపు ఖర్చు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వరిలో నత్రజని వాడకంతో వ్యవసాయ ఖర్చులు పెరుగుతాయని మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చిన్నచెరుకూరు, ఇసుక పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎఒ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు రైతులందరూ రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. అధిక నత్రజని ఎరువుల వాడకం తగ్గించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్.డి షర్మిల, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



దశరథరామయ్యను పరామర్శించిన సిపిఎం నాయకులు

సిపిఐ నేతకు పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు
నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్‌మోపూరు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నేత పమూజుల దశరథరామయ్యను మంగళవారం సిపిఎం నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఆయన ఆరోగ్య పరిస్థితులు, ప్రజాపోరాటాల గురించి చర్చించుకున్నారు. అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ సుమారు 70ఏళ్ల నుంచి సిపిఐ పార్టీలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశారన్నారు. ఈ విధంగా ఒకే పార్టీని నమ్ముకుని, ప్రజా పోరాటాలలో పాల్గొనడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఒక్క కమ్యూనిస్టులకే తప్ప, ఈ విధమైన ఆలోచనలు, రాజకీయాలు ఈనాటి రాజకీయ నాయకులలో లేవన్నారు. కమ్యూనిజం భావాలు, సిద్ధాంతాల కోసమే దశరథరామయ్య తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. ఆయన మళ్లీ పూర్తి ఆరోగ్యవంతులై ప్రజాపోరాటాల్లో పాల్గొనాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం సిపిఎం నెల్లూరు రూరల్ కమిటీ తరపున దశరథరామయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పొట్లేపాటి చంద్రమౌళి, బి వి రమణారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్, నాయకులు పల్లవరపు చెంచయ్య, ఎస్‌కె అబ్దుల్లా, బాలు శేషయ్య, అచ్చి అనంతయ్య, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

డస్ట్‌బిన్‌లు ఉపయోగించాలి

ప్రజాశక్తి-కావలి
కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కిరాణా షాపులు, హోటళ్లు, బేకరీ షాపుల యజమానులతో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. వారి షాపుల నుండి వచ్చు వ్యర్థాలను పడవేయకుండా వారివారి షాపుల ముందు మెష్ బాక్సులలో డస్టు బిన్స్ ఏర్పాటు చేసుకొని,అందు నిల్వవుంచి పురపాలక సంఘ శానిటైజేషన్ సిబ్బంది ఆయా షాపుల వద్దకు వచ్చినపుడు వారికి అందించాలన్నారు. డస్ట్‌బిన్స్ ఏర్పాటు చేసుకోవడం వల్ల షాపులకు వచ్చు వెళ్ళు ప్రజలు కూడా చెత్తాచెదారాలను బయట వేయకుండా ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్స్‌లలో వేయడం వల్ల పట్టణ పరిశు భ్రతకు, పట్టణాభివృద్ధికి దోహదపడుతారని తెలిపారు. షాపులకు శానిటైజేషన్ పరమైన ఇబ్బందులు ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

రాష్ట్ర మహాసభలు జయప్రదానికి పిలుపు



కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఉదయగిరి
నెల్లూరులో ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కొండ రమణయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని బిజ్జంపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ విరాళాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజ్జంపల్లి శాఖకార్యదర్శి నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రజలపై చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని వివరించారు. నెల్లూరులో జరిగే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా గ్రామాల నుండి అధికంగా తరలిరావాలని కోరారు. రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, భాషా, మొయిద్దీన్, అన్వర్, బాలకృష్ణ, బాషా ఖాజావలీ, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్ట్ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్నాయని జయప్రదం చేయాలని మండల సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ పిలుపునిచ్చారు. 46ఏళ్ల తర్వాత మళ్లీ సింహపురిలో జరిగే ఈ రాష్ట్ర మహాసభలను మండలంలోని నిరుద్యోగ యువత, రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలన్నారు. ప్రధానం గా ఈ సభ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు దాటినా ఇంతవరకు ఇచ్చిన హామీలను, త్వరితగతిన నెరవేర్చలేదని, విద్యుత్ వినియోగ దారులకు ఛార్జీలను తగ్గించాలని, అధిక ధరలు తగ్గించాలని ప్రధాన డిమాండ్లతో ధర్నా నిర్వహిస్తు న్నట్లు, ధర్నాను విజయవంతం చేయాలన్నారు. అనంతరం మండల ప్రజలకు, నాయకులకు, అధికా రులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

శంభునికాపులను చేర్చడం అన్యాయం

ప్రజాశక్తి-కావలి
శంభునికాపులను దళితుల జాబితాలో చేర్చడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్‌డిఒ సన్నీవంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.సి. కులాల జాబితాను సచివాల యాల్లో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రదర్శిం చాలని తెలియజేశారు. తీరప్రాంత గ్రామాల సచివా లయాల్లో శంభునికాపులను (శంభునిరెడ్లు) ఎస్.సి. జాబితాలో చేర్చి, నోటీస్ బోర్టులో వేయడం అన్యాయమన్నారు. తీరప్రాంత గ్రామాలలో ఎస్.సి. జాబితా కన్నా 75శాతం వీరి పేర్లే జాబితాలో ఉన్నాయన్నారు. 15యేళ్ల క్రితం వీరిని జాబితా నుండి తొలగించి వారి సర్టిఫికెట్లను రద్దు చేశారన్నా రు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎవరో నాయకుడు చెప్పారని తీరప్రాంత గ్రామాలైన కావలి నుండి మైపాడు వరకు శంభుని కాపులను ఎస్.సి. జాబితాలో చేర్చినట్లు సచివాలయాల్లో బోర్డులు పెట్టారని తెలిపారు. వారు తెచ్చుకొన్న సర్టిఫికెట్లు ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. సచివాలయాల్లో జాబితాను ప్రదర్శించడం వల్ల రెండు కులాల మధ్య తగాదా పెడుతున్నారని తెలిపారు. ఈ విధంగా జాబితా తయారు చేసి, రెండుకులాల మధ్య తగాదా పెట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దానికి వెనుక కుట్ర ఉందని తెలిపారు. సోమవారం ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో జరుగుమల్లి విజయరత్నం, సిహెచ్ వెంకట రత్నం, బాబు, రాధాకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
మండల పరిధిలోని హసనాపురం, చందలూరు పాడు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిణి టి.రజిని ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ పాల్గొని, వరి, శెనగ పైర్లలో ఎరువుల యాజమాన్యం, సస్య రక్షణ చర్యలు పాటించాలన్నారు. ఎఇఒ కె.చిరంజీవి, విఎఎలు కె.తులసి, కె.శ్రీహరి పాల్గొన్నారు.

శాశ్వత సభ్యత్వాలు నమోదు



ప్రజాశక్తి-కావలి : మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నాయకులు మద్దుల మాధవ్ రాకేష్, గాదంశెట్టి మారుతి బాబు, ముప్పరాజు నాగార్జున కిరణ్ మంగళవారం టిడిపి శాశ్వత సభ్యత్వాలను తీసుకున్నారు. శాశ్వత సభ్యత్వం కింద చెల్లించాల్సిన లక్ష రూపాయలను చెల్లించి వారు సభ్యత్వాలను పొందారు. సభ్యత్వ కాపీలను ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నాయకులకు అందజేశారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ ఆవిష్కరించారు. ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మండల ప్రజలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ నాయకులు రవూఫ్, వినయ్, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కోవూరు : ప్రభుత్వాలు ఎస్‌సి ఎస్‌టిల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నిర్మలా నందబాబా అన్నారు. మండలంలోని చెర్లోపాలెం గ్రామం గిరిజన కాలనీలో మంగళవారం పౌర హక్కుల దినం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎస్‌సి ఎస్‌టిల అభివృద్ధికి ప్రత్యేకమైన చట్టాలు రూపొందించారని, వాటిని వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఎక్కడైనా దళితులు, గిరిజనులు గానీ వివక్షతకు గురవుతుంటే తమదృష్టికి తీసుకురావాల న్నారు. ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి, ఉద్యోగులున్నారు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చిన్నమాచనూరు గ్రామ సచివాల యంలోని నాగరాజుపాడు, నెర్దనంపాడు గ్రామాలలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ రైతుల నుండి వినతులను స్వీకరించారు. నాగరాజుపాడు గ్రామానికి చెందిన రైతు కుంభగిరి చిన్నయ్య భూ సమస్యపై 2022 నుండి మండల కార్యాలయం చుట్టూ తిరిగిన సమస్య పరిష్కారం కాలేదని అర్జీ ఇవ్వగా తహశీల్దారు పరిశీలించి కంప్యూటర్ అడంగల్‌కు డిజిటల్ సంతకం ఇచ్చి అప్పటికప్పుడే రైతు సమస్యను పరిష్కరించారు. ఆ రైతు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఖాతా నెంబర్లు ఉండి పట్టాదారు పాసుపుస్తకాలు కోసం కంప్యూటర్ అడంగల్‌లో చేర్పులు మార్పులు కోసం రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. విఆర్ఒ రాజశేఖర్, టిడిపి నాయకులు పావులూరి వెంకట రామయ్య, కొమ్మి జయచంద్ర, తలపనేని శ్రీనివాసులు నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : గ్రామాల్లో రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. మండలంలోని చెర్లోపాలెం గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 5 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి, పంచాయతీ కార్యదర్శి, రైతులు ఉన్నారు.



క్విజ్ పోటీలో సాయితేజ సత్తా..

ప్రజాశక్తి-వింజమూరు
విజయవాడలో జరిగిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో ఎపి సైన్స్ సిటీ భారతీయ విజ్ఞాన మండలి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో వింజమూరు మండలం గుండమ్మగాల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి అంకినపల్లి సాయితేజ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించాడు. ఈ పోటీలలో రాష్ట్రస్థాయిలో 52 పాఠశాలల పాల్గొనగా అందులో ద్వితీయ స్థానం సాధించిన సాయితేజకు రూ.12వేల నగదు బహుమతిని జ్ఞాపకం ప్రశంసాపత్రం పొందారు. ఈ సందర్భంగా గుండుమడుగుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ప్రభాకర్ రెడ్డి విద్యార్థులను గైడ్ టీచర్ మూలి మాల్యాద్రిని ఉపాధ్యాయులను గుండమ్మగాల పాఠశాలలోని విద్యార్థులు ఇటీవల జరిగిన అన్ని పోటీల్లో కూడా ప్రతిభను ఘనపరుస్తూ ఉండటం వల్ల సంతోషాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జంప్‌రోప్‌లో విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-కలిగిరి : స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన వనిపెంట శ్రావణి మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని, మహారాష్ట్ర షిరిడి నేషనల్ స్థాయిలో జరిగిన జంప్ రోప్ పోటీలలో నేషనల్ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినందుకు పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయిలో నంద్యాల, కర్నూలు, కడప, గుంటూరు జిల్లాలలో జరిగిన పోటీల్లో గతంలో గోల్డ్ మెడల్ సాధించింది. త్వరలో నేపాల్‌లోని ఖాట్మండులో జరిగే సౌత్ ఇంటర్నేషనల్‌కు సెలెక్ట్ అయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమేశ్వరరావు తెలిపారు.

గంధ మహోత్సవం



ప్రజాశక్తి-దగదర్తి : రంగసముద్రం గ్రామంలో గంధం మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా మంగళవారం నిర్వహించారు. మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల అధ్యక్షులు అల్లం హనుమంతురావు, ప్రధాన కార్యదర్శి చేజర్ల ఇబ్రిన్, పులి శీనయ్య, చేజర్ల ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, బోలిగర్ల వెంకట రత్నం, మద్దెల మల్లికార్జున రావు, చక్రపాణి, మసర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, అల్లం రాధయ్య, చెన్నూరు సర్పంచ్ నాయక్, ప్రతాప్, ముత్యాల గిరిపేట హాజత్తయ్య, శ్రీనివాసులు రెడ్డి, హరిబాబు పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

ప్రజాశక్తి-కావలి
రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు తమ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించాలని కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ లైఫ్ సర్టిఫికెట్లు నాలుగు పద్ధతులలో ఏదేని ఒక పద్ధతిలో సమర్పించ వచ్చన్నారు. ట్రెజరీ కార్యాలయంలో గానీ, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో గానీ ఏదేని నెట్ సెంటర్‌లో గానీ, ఆధార్ ఫేస్ ఆర్‌డి ద్వారా ఇంటిలో నుండి గానీ ఈ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించవచ్చున్నారు. కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో జనవరి 1వ తేదీ నుండి ఈ లైఫ్ సర్టిఫికెట్లు చేస్తారని తెలిపారు. ఇందుకుగానూ పెన్షనర్లు తమ ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు అనుసంధాన మైన నెంబరు ఉన్న ఫోను, పిపిఒ నెంబరు, సిఎఫ్. ఎం.ఎస్ ఐడి నెంబరు, పెన్షన్ పొందుబ్యాంకు అకౌంటు నెంబరు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. కావున కావలి ట్రెజరీ పరిధిలోని పెన్షనర్లే కాక ఇతర ట్రెజరీ పరిధిలోని పెన్షనర్లు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని సకాలంలో తమ లైఫ్‌సర్టిఫికెట్లను సమర్పించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పింఛన్లు పంపిణీ



పింఛన్ అందజేస్తున్న ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో కోవూరు పంచా యతీ పరిధిలో పింఛన్లు అందజే శారు. ఎంపిడిఒ చిలకల శ్రీహరిరెడ్డి, సచివాలయ సిబ్బంది కుసుమలత, నారా యణ, విఆర్ఒ రాఘవరెడ్డి, నాటకరాణి వెంకట్, షేక్ సాదిక్, కార్యకర్తలు మన్నేపల్లి బాబు, మన్నేపల్లి రాజేష్, మన్నేపల్లి శంకర్, మన్నేపల్లి రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఒక్కరోజు ముందుగానే మంగళవారం పెన్షన్లు అందజేశారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ఒకరోజు ముందుగానే అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వారు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 4203 పెన్షన్లకు గానూ 3725 మందికి 89శాతం పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ వేణుగోపాలరావు తెలిపారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలంలో మంగళవారం 94శాతం ఎన్‌టిఆర్ భరోసా పించన్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. మండలంలోని దేపూరు ఎస్‌టి కాలనీలో ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 6గంటల నుంచి పింఛన్ల పంపిణీ ప్రారంభించడం జరిగిందని, మండలంలో 4860 పింఛన్లకు గానూ 4558 పింఛన్ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆయనవెంట సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని విడవలూరు అన్ని పంచాయతీలలో ఉదయం 6 గంటల నుంచి సచివాలయ సిబ్బంది ద్వారా 96శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీఓ నగేష్ కుమారి తెలిపారు. ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేశామని తెలిపారు.